క్లుప్తంగా

కొమరవోలు
రెవెన్యూ సదస్సు వాయిదా

రోలుగుంట : షెడ్యూల్ ప్రకారం శనివారం జరగాల్సిన రెవెన్యూ సదస్సు ఈ నెల 9 తేదీకి అనివార్య కారణాలుగా వాయిదా వేయడం జరిగిందని డిప్యూటీ తహసీల్దార్ శంకర్రావు తెలిపారు. సోమవారం నాడు జరగనున్న ఈ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలకు సంబంధించిన వినతులందించి పరిష్కరించుకోవాలని సూచించారు.

20,21 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి వెంకన్న

నర్సీపట్నం : ఈ నెల 20, 21 తేదీల్లో నర్సీపట్నం జరుగుతున్న సీపీఎం 24వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి డి.వెంకన్న కోరారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ అనకాపల్లి జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయాలని, షుగర్ ఫ్యాక్టరీలను అధునికీకరించి తెరిపించాలన్నారు. జీడి పంటలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్డ్‌లో చేర్చాలన్నారు. ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలను అరికట్టాలన్నారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ అంశాలపై మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించటం జరుగుతుందన్నారు. జిల్లా నుంచి 500 మంది ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక చేపల చెరువుల పెంపకం



ఎన్.గజపతినగరంలో సమావేశమైన చేపల చెరువుల రైతులు

దేవరాపల్లి: వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతోనే పొలాల్లో చేపల చెరువులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పొలాల్లో చేపల చెరువుల నిర్వహిస్తున్న రైతులంతా శనివారం ఎన్.గజపతినగరంలో సమావేశమయ్యారు. తాము పర్యావరణానికి హాని కలిగిస్తున్నామని, సమీప రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అందులో వాస్తవం లేదని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, రాయితీలు కల్పిస్తుండగా స్థానికులు కొందరు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ సమావేశంలో పాశల కృష్ణ, చిరిక సన్యాసినాయుడు, వై.అప్పలనాయుడు, జి.తమ్మునాయుడు, పి.వెంకటరమణ, గొర్రుపోటు శ్రీను చేపల చెరువుల నిర్వాహక రైతులు పాల్గొన్నారు.

మళ్లీ తుపాను హెచ్చరికలతో ఆందోళన



కె.జె.పురంలో కోస్తున్న వరి పంట

మాడుగుల రూరల్ : పెంగాల్ తుఫాన్ ముప్పు తప్పిందని రైతులు ఇటీవల కోసిన వరి పంటను గడిచిన మూడు రోజుల్లో కుప్పలుగా పెట్టారు. మళ్లీ వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతంగా ఉండడంతో మళ్లీ వర్షాలు పంటను ముంచెత్తుతాయని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వరి పంట కొన్ని చోట్ల పూర్తిగా పండి కోతకు సిద్ధంగా వుంది. వాతావరణ హెచ్చరికలతో కోతలను రైతులు వాయిదా వేసుకొంటున్నారు. కొన్ని గ్రామాల్లో పండిన వరి పంటను ఇప్పటికే కోస్తున్నారు. మండలంలో 11 వేల ఎకరాల భూమిలో ఖరీఫ్ వరి పంట వేశారు. తుపాను హెచ్చరిక లేకపోతే ఇప్పటికే 90 శాతం వరి పంట కోతలు పూర్తయ్యేవని రైతులు చెబుతున్నారు.

రూ.2 కోట్లతో నిర్మించారు..
గాలి కొదిలేశారు..!

- నిరుపయోగంగా బాలికల వసతి గృహం
- ఆట స్థలంలో నిర్మించడంతో విద్యార్థులు ఆటలకు దూరం
- సమస్య స్పీకరు అయ్యన్న దృష్టికి



డి.యర్రవరం హైస్కూల్ ప్రాంగణం



ఏళ్ల తరబడి ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉన్న బాలికల వసతి గృహం భవనం

నాతవరం : రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన బాలికల వసతి గృహం భవనం ప్రారంభించకపోవడంతో ఏళ్ల తరబడి నిరుపయోగంగా దర్శనమిస్తుంది. డి.యర్రవరం హైస్కూల్‌కు

డి.యర్రవరం హైస్కూల్ మండలానికే ఆదర్శం

మండలంలో నాతవరం, మన్యపురట్ల, ఎంబీ పట్నం, గునుపూడి, చమ్మచింత, తాండవ గ్రామాల్లో హైస్కూల్, రామన్నపాలెం తాండవ ప్రాంతాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో డి.యర్రవరం హైస్కూల్లోనే అధిక సంఖ్యలో 550 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏటా పదో తరగతి పరీక్షల్లో ఈ హైస్కూల్ నుంచే విద్యార్థులు మండల టాపర్లుగా నిలుస్తున్నారు.

2017–18 సంవత్సరం సంబంధించి అప్పటి ప్రభుత్వం రాష్ట్రీయ మాధ్యమిక సర్వశిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఈ) ద్వారా రూ.కోటి 95 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో బాలికల వసతి గృహం భవనం నిర్మించేందుకు అదనపు స్థలం లేకపోవడంతో పాఠశాల ఆట స్థలంలో భవనం నిర్మించారు. 2020లో నిర్మాణ పనులు పూర్తి చేసి కాంట్రాక్టరు భవనం అప్పగించారు. కానీ నేటికీ భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురాలేదు. హైస్కూల్‌కు ఎదురుగా అర్అండ్‌బీ రోడ్డును అనుకోని సర్వాంగసుందరంగా నిర్మించిన భవనం ఏళ్ల తరబడి అలంకారప్రాయంగా దర్శన మిస్తుంది. హైస్కూల్ ఆట స్థలంలో అడ్డుగా భవనం నిర్మించడం వల్ల విద్యార్థులకు ఆట స్థలం లేక ఆటలకు దూరమయ్యారు.

రూ.8 లక్షలు బిల్లులు పెండింగ్

కాంట్రాక్టరు సకాలంలో భవనం పనులు పూర్తి చేసి అప్పగించారు. భవనం ప్రారంభించాకే బిల్లులు చెల్లిస్తామంటూ ఆర్ఎంఎస్ఈ శాఖ అధికారులు అంటున్నారు. భవనం ప్రారంభం పేరుతో ఏళ్ల తరబడి రూ.లక్షలు మొత్తంలో బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడం దారుణమని కాంట్రాక్టరు వాపోతున్నాడు. హైస్కూల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు సమావేశానికి శనివారం విచ్చేసిన స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి ఉపాధ్యాయులు, పెద్దలు ఈ భవనం ప్రారంభం కాని విషయం తీసుకెళ్లారు.

నాడు– నేడులో హైస్కూల్ అభివృద్ధి

గత ప్రభుత్వంలో నాడు నేడు పథకంలో అదనపు భవనాలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన అదనపు భవనాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం పనులు పూర్తి చేశారు.

త్వరలోనే ప్రారంభిస్తాం.



బాలికల వసతి గృహం భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. పనులు పూర్తి చేశాం. దానికి సంబంధించిన మెటీరియల్ సిద్ధంగా ఉంది. హైస్కూల్లో ఆట స్థలం సమస్య ఉంది.

–ఆకుల కుమారి, హెచ్ఎం, డి.యర్రవరం హైస్కూల్

ఉన్నతాధికారుల దృష్టికి..



బాలికల వసతి గృహం భవనం సమస్య ఇటీవలే నా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన పరిష్కారానికి చర్యలు చేపతాను. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తాను.

–ఓ.సత్యనారాయణ, ఎంఈవో–1–నాతవరం

స్పీకరు ప్రారంభిస్తారు అనుకున్నాం..



హైస్కూల్లో నిర్వహించే కార్యక్రమానికి స్పీకరు అయ్యన్నపాత్రుడు వచ్చారు. భవనం ప్రారంభిస్తారని అనుకున్నాం కానీ జరగలేదు. దీంతో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు భవనం ప్రారంభించాలని సభలో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. నాడు– నేడులో హైస్కూల్ అభివృద్ధి జరిగింది.

–ఇనపనప్పుల పుష్ప, ఎంపీటీసీ సభ్యురాలు

సందడిగా పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు



మాడుగుల : హైస్కూల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు



పాఠశాల అవరణలో రంగవల్లుల పోటీ



గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజు



కె.జె.పురం హైస్కూల్లో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



కొండపాలెంలో టగ్ ఆఫ్ వార్ ఆటలో..



కింతలి ఎంపీపీ పాఠశాల పూర్వ చైర్మన్ సుంకర దేవి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం



గొలుగొండ : విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు



కె.జె.పురం జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం దాసు



కస్తూర్బా పాఠశాల విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు



రాజాంలో బహుమతులు అందిస్తున్న నాయకులు



ఎ. కొత్తపల్లి హైస్కూల్ ఆత్మీయ సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి

రోలుగుంట : మండలంలో పాఠశాలల్లోను శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను ఘనంగా నిర్వహించారు.కొండపాలెం ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎం ఈశ్వర ప్రసాద్ విద్యార్థుల విద్యాబుద్ధులపై వారి తల్లిదండ్రులకు తెలియజేసి మరింత మెరుగుపరచడానికి సహకరించాలని కోరారు. ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన రైస్ మిల్ యజమాని మడ్డు రమణ సమకూర్చిన మహాత్మా గాంధీ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలను ఎమ్మెల్యే రాజు ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో నాగేశ్వరరావు, హెచ్ఎం ప్రసాదరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ పాల్గొన్నారు.

నేనూ ప్రభుత్వ బళ్లోనే చదివా...

చోడవరం రూరల్: తాను ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించానని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే చదివిన తాను అడ్వకేట్‌గా ఎదిగానని అటుపై ప్రజాప్రతినిధిగా మారి నేడు ఎమ్మెల్యే కాగలిగానన్నారు ప్రభుత్వ బడులని ఉపాధ్యాయులు ఉన్నత చదువులతో పాటు చక్కని శిక్షణ కలిగి ఉంటారన్నది గుర్తెరగాలన్నారు. మాజీ ఎంపీపీ మల్లునాయుడు, మాజీ జెడ్పీటీసీ మత్స్యరాజు, ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సీఐ అప్పలరాజు, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈవో సింహాచలం పాల్గొన్నారు. గవరవరం జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం సుందర్‌సింగ్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. సర్పంచ్ మాణిక్యం, ఏఈ శాంతారామ్, ఎంపీటీసీ శ్రీను, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

గొలుగొండ : విద్యార్థులు చిన్నతనం నుంచి కష్టపడి చదివి మంచి విజయాలు సాధించాలని జడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. చీడిగుమ్మల జిల్లా పరిషత్ హైస్కూల్లో జెడ్పీటీసీ గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు అందజేసారు.

మాడుగుల రూరల్ : పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కె.జె.పురం జిల్లా పరిషత్ హైస్కూలు హెచ్ఎం వి.దాసు పేర్కొన్నారు. పాఠశాలలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఏటా టెన్త్‌లో మంచి ఉత్తమ ఫలితాలు అందిస్తున్నామని, ఈ ఏడాది అదే బాటలో పయనించాలని అన్నారు సర్పంచ్ రమణబాబు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు అమ్మతల్లినాయుడు పాల్గొన్నారు. ఇన్‌చార్జి అధికారి ఇరిగేషన్ జేఈ పైడితల్లిబాబు పర్యవేక్షించారు. ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ నిర్వహించారు. కింతలి ఎంపీపీ పాఠశాలలో పూర్వ స్కూలు కమిటీ చైర్మన్ సుంకర దేవి, శ్రీనివాస్‌లను పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ భవానీ, ఎంపీటీసీ



విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి

సభ్యుడు సన్యాసిరావు, హెచ్ఎం బంగారయ్య పాల్గొన్నారు.

నర్సీపట్నం : యరకన్నపాలెం పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలోని ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ నారాయణమ్మ పాల్గొని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికపై దృష్టి సారించాలన్నారు. నర్సీపట్నం జెడ్పీ హైస్కూల్ (తురకబడి)లో పేరెంట్స్ సమావేశంలో సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో అందంగా అలంకరించారు.విద్యార్థుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాలను దత్తత తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అల్లాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు సురేష్, స్థానిక వ్యాపారి వెలగా నారాయణను సత్కరించారు. వేములపూడి జెడ్పీ హైస్కూల్‌లో ఎంఈవో–2 నాగేంద్ర, నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్లో ఎంఈవో–1 తలుపులు పాల్గొన్నారు.

రోలుగుంట: స్థానిక కెజీబీవీలో శనివారం నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి విశేష స్పందన లభించింది. రంగువల్లుల, ఆట, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్‌వో బహుమతి ప్రదానం చేశారు. తరువాత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందారు.

చీడికాడ : పేరెంట్స్ కమిటీ సమావేశానికి తల్లిదండ్రులు పెద్దగా ఆసక్తి కనబరచలేదు. సమావేశాల్లో కమిటీ సభ్యులతో పాటు అధికారపార్టీకి చెందిన నేతలు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జి.కొత్తపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో హేమసుందరరావు, తురువోలు, చీడికాడ ఉన్నత పాఠశాలలో ఎంఈవో బొంజుబాబు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చదువులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని డ్వామా పీడీ మండల ప్రత్యేకాధికారి ఆర్.పూర్ణిమాదేవి అన్నారు. ఎ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలు




తురువోలు ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న తల్లిదండ్రులు

చేస్తున్నట్టు తెలిపారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ , హెచ్ఎం కామేశ్వరరావు, ఎంపీడీవో సాంబశివరావు, ఎంఈవోలు సత్యనారాయణ, ప్రసాద్, ఎస్ఐ లక్ష్మినారాయణ పాల్గొన్నారు. కింతాడ కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ చిన్నమ్మలు, మల్లంపాలెం హెచ్ఎం శాంతి ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించారు.


దేవరాపల్లి : ఎ. కొత్తపల్లిలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్యవెంకటరమణ, బేతపూడి కేజీబీవీలో రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మి, ప్రిన్సిపాల్ భువన మాధురి పాల్గొన్నారు. గురుకుల విద్యాలయంలో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ఎస్ఐ టి.మల్లేశ్వరావు, ప్రిన్సిపాల్ పి.రఘు తిలకించారు. దేవరాపల్లిలో ఎంఈవో–1 బి.పడాల్‌దాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ పెంటమ్మ, ఎంపీటీసీలు రాజేశ్వరి, కృష్ణమూర్తి పాల్గొన్నారు. చింతలపూడిలో సర్పంచ్ బోడెమ్మ, డీఎల్‌డీవో మంజులవాణి, కాశీపురం హైస్కూల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి. మోహన్‌రావు, హెచ్ఎం సుందరి పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

బుచ్చెయ్యపేట : పిల్లలు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులైతేనే తల్లిదండ్రులకు ఆనందమని జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు,తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆర్డీవో వి.వి.రమణ, మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రావు, ఎంఈవో మూర్తి పాల్గొన్నారు.


మాడుగుల : శనివారం స్థానిక హైస్కూల్లో హెచ్ఎం బండారు ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టి కృషి ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంఈవో బి.దేముడమ్మ మాట్లాడుతూ పాఠశాలల్లో శిథిలమైన భవనాల స్థానంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ కళావతి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు రమేష్, ఎంపీడీవో అప్పారావు, మాజీ ఎంపీపీ అప్పలరాజు, మాజీ సర్పంచ్ సూర్యారావు, వార్డు సభ్యులు అచ్చుత్, జ్యోతి పాల్గొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మిడ్‌డే మీల్స్ పరిశీలించిన ఎమ్మెల్యే ఎస్‌వో విజయను అభినందించారు.



తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందుతున్న విద్యార్థులు



తెనుగుపూడి గురుకులంలో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎస్ఐ మల్లేశ్వరావు, ప్రిన్సిపాల్ రఘు



ఎ.కోడూరులో సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ పూర్ణిమాదేవి

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి పూజలు



కె.జె.పురం జంక్షన్‌లో గల సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో హోమం



ఎం. కోడూరు శివాలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



మాడుగులలో అన్న సమారాధన దృశ్యం

మాడుగుల రూరల్: సుబ్రహ్మణ్యస్వామి షష్టిని పురస్కరించుకుని, కె.జె.పురం జంక్షన్‌లో గల కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వున్న సుబ్రహ్మణ్య స్వామికి శనివారం ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు, పూజలు, హోమం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపేట రామకొండలరావు, ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, సభ్యుడు యల్లపు రాము తదితరులు పర్యవేక్షించారు. ఎం.కోడూరు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో గల సుబ్రమణ్య స్వామికి పంచామృతాభిషేకాలు, పూజలు, నిర్వహించారు.

కె.కోటపాడు : సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని కె.కోటపాడులో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం ప్రాంగణంలో గల సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలతో పాటు విశేష అభిషేక కార్యక్రమాలు జరిపారు. రాణీ భైవర గోపాలస్వామి ఆధ్వర్యంలో పూజలు జరిపారు. మాలాధారులైన భక్తులు బండారు ముత్యాలనాయుడు, భూపతి అప్పలరాజు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మున్సిపాలిటీ బలిఘట్టం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తమ గోత్రనామాలతో అర్చనలు, అభిషేకాలు జరిపించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు.

మాడుగుల: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక న్యాయవాది శ్రీనాదు ప్రసాదరావు ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జోరుగా వరి పంట కోతలు



తుపాన్‌లో దెబ్బతిన్న వరి పంటను కోసి ఆరబెట్టిన రైతులు

బుచ్చెయ్యపేట :తుపాన్‌కు దెబ్బతిన్న వరి పంటను రైతులు రక్షించికుంటున్నారు. శుక్రవారం వాతావరణం మారి ఎండకాసింది, దీంతో గత వారం రోజులుగా తుపాన్‌కి దెబ్బతిన్న నేలకొరిఇన వరి పంటను కోసి రైతులు ఆరబెడుతున్నారు. కోసిన వరి పనలు తడిచిపోయి మొలకెత్తగా పొలం గుట్లుపై వేసి ఆరబెట్టి చిన్నచిన్న కుప్పలు పెడుతున్నారు. వడ్డాది,కుముదాంపేట,రాజాం, బుచ్చెయ్యపేట,విజయరామరాజుట, లూలూరు, దిబ్బిడి,గెన్నెంపూడి తదితర గ్రామాల్లో తుపాన్ వర్షాలలకు వందలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన వరి పంట ఆఖరి దశలో ఉండగా తుపాన్ ప్రభావంతో నేలకొరిగి, కోసిన వరి పనలు తడిచిపోయి రైతులకు తీవ్రంగా నష్టం కలిగించింది. వాతావరణం మారి కారు మబ్బులు పోయి ఎండ కాయడంతో దెబ్బతిన్న వరి పంటను కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. మరలా ఐదారు రోజుల్లో మరలా తుపాన్ ప్రభావం ఉండడంతో రైతులు ముందుగానే వరి పంటను రక్షించుకోవాలని చూస్తున్నారు.

రెండు గ్రామాల్లో క్యాన్సర్ పరీక్షలు

మాకవరపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పాపయ్యపాలెం, మాకవరపాలెంలో శనివారం హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లోనూ 20 మందిని పరీక్షించగా నలుగురికి క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించామని బూరుగుపాలెం వైద్యాధికారి చరిష్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటి లక్షణాలపై వైద్య సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

మురుగుకాల్వ సమస్యపై ఫిర్యాదు



మంగళాపురంలో పూడికపోయిన మురుగు నీటిని పరిశీలిస్తున్న అధికారులు

బుచ్చెయ్యపేట : మంగళాపురం గ్రామంలో మురుగు కాలువలు పూడికపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. శివాలయం,పాత అంగన్‌వాడీ,మాజీ సర్పంచ్,ఎంపీటీసీ ఇళ్ల వద్ద మురుగు కాలువల్లో మురుగునీరు బయటకు వెళ్లకుండా ఉండిపోయింది. మురుగు కాలువల్లో నీరు తన జిరాయితీ పొలానికి రాకుండా గ్రామానికి చెందిన వ్యక్తి కాలువకు అడ్డంగా మట్టి వేశాడు. దీంతో పది రోజులుగా మురుగు నీరు బయటకు పోకుండా నిల్వండిపోయిందని ఇటీవల తన గ్రామంలోకి రెవెన్యూ సదస్సుకు వచ్చిన తహసీల్దార్ లక్ష్మి, స్పెషల్ అధికారి గోపాలరాజు,వీఆర్వోలు సుధాకర్, నాగరాజు తదితరులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.